ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 17 ఆగస్టు , 2025 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

**కోదాడలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గోల్‌మాల్ నిందితులు అరెస్టు**

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న వారందరికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వెంట నే ప్రారంభించి పూర్తి చేసుకోవాలని కోరారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమావేశ మందిరంలో తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్ పి రాంబాబులతో కలిసి సూర్యాపేట రూరల్, చివ్వెంల మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హుజూర్‌నగర్ నుండి సన్న బియ్యం, తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డుల పంపిణీ చేయడం సూర్యాపేట జిల్లా అదృష్టమన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మం జూరు పత్రాల పంపిణీలో భాగంగా చివ్వెంల మండలంలో 1856 నూతన రేషన్ కార్డులు, 526 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతున్నదని, అలాగే సూర్యాపేట రూరల్ మండలంలో 1654 రేషన్ కార్డులు, 740 ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలు అంద జేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు రాని వారు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, కొత్త కార్డుకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉంటే తహ శీల్దార్ పరిశీలించి పౌర సరఫరాల శాఖ ద్వారా కార్డు మంజూరి చేస్తారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి ఆత్మ గౌరవానికి రేషన్ కార్డులు చిహ్నం అన్నారు. సూర్యాపేట జిల్లా నుండే సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా ధనవంతులతో పాటు పేదవారు సన్నబియ్యం తినాలనే ఆలోచన మన ముఖ్యమంత్రికి, మంత్రికి రావడం వారి గొప్పతనమని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని గతములో 20లక్షల ఇండ్లు ఇచ్చామని, తిరిగి ఇప్పుడు నియోజక వర్గానికి 3500 చొప్పున మొత్తం 5 సంవత్సరాలలో 20లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షల వైద్య ఖర్చులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే ఎల్‌పిజి గ్యాస్, రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని, వ్యవసాయం దండగ అన్నదాన్ని పండుగగా చేసి చూపించామని చెప్పారు. అనంతరం సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం ఇవ్వడం చాలా సంతోషమన్నారు. సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డిఎస్‌ఓ మోహన్‌బాబు, హౌసింగ్ పిడి సిద్ధార్థ, జబ్బార్ అహ్మద్, పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## సాగర్‌లో పర్యాటకుల రద్దీ...

## భారీగా ట్రాఫిక్ జామ్

రెండు లక్షలకు పెరిగిన ఇన్ ఫ్లో....

ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

20 గేట్లు ఓపెన్..

వివరాలు మెయిన్‌లో





## సఖిలో బాధితులకు అండగా ఉండాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

సఖి విజేతలు 17 మందికి కుట్టు మిషన్ల పంపిణీ

వివరాలు మెయిన్‌లో





## విద్యార్థులకు పురస్కారాలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రవ్వ అశోక్‌కుమార్ తమ తల్లిదండ్రులైన రవ్వ సత్తమ్మ, రవ్వ శ్రీరాములు జ్ఞాపకార్థంగా పురస్కారాలు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తౌటం భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్, విశ్రాంత లెక్చర్ వల్లాల పుల్లయ్య, శివగల్ల నరసింహా, మద్దెర్ల సత్తయ్య, పున్న రామేశ్వరం, తవుటం పాండు పాల్గొన్నారు.

## వాజ్‌పాయ్ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దేశంలోని నిరుపేదల కోసం వాజ్‌పాయ్ చేసిన సేవలు మరువలేనివని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పాయ్ వర్ధంతి సందర్భంగా జిల్లా నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, రంగరాజు రుక్మారావు పాల్గొన్నారు.

## స్తంభించిన ప్రజా పాలన, ప్రజా సమస్యలపై సర్వేలు

**ప్రజాపక్షం/కోదాడ:** గ్రామాల్లో, పట్టణాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 2వ తేదీ వరకు గ్రామాల్లో అధ్యయనం సర్వే చేసి ప్రజా సమస్యలను వెలికితీసి సమస్యల సాధన కోసం ఆందోళన పోరాటాలు చేపడుతున్నట్లు ఆ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సిపిఎం టౌన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజాప్రతినిధులు లేక ప్రజా పాలన స్తంభించి, సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, జుట్టుకొండ బసవయ్య, దాసరి శ్రీను, జంగపల్లి సాయికుమార్ పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అనారోగ్యముతో ఇటీవల మృతి చెందిన సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గజ్జి సుమతి కుటుంబానికి సూర్యాపేట వాసవి క్లబ్ సభ్యులు, భానుపురి సేవా బృందం సభ్యులు అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి చెందిన సుమతి మరణించడంతో దహన సంస్కారాలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో సుమతి బంధువు నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ ఇండర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ శ్రీనివాస్ తనవంతాగు సహాయం చేసి తన మిత్రులు, సోషల్ మీడియాలో గ్రూపుల ద్వారా దాతల సహకారంతో జమచేసిన సుమారు 57వేల నగదును శనివారం పట్టణ నిరాశ్రయిల కేంద్రంలో ఉంటున్న సుమతి బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్



మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారికి వాసవి క్లబ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, భానుపురి సేవ సభ్యులు శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిరాశ్రయిల కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు.

## అమెరికా ఆధిపత్య విష కౌగిలిలో దేశాన్ని బందీ చేస్తున్న మోదీ




**ప్రజాపక్షం/ రామన్నపేట:** అమెరికా ఆధిపత్యాన్ని నిలువరించడంలో కేంద్రంలోని మోడి ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక దేశాలపై అమెరికా ఆంక్షలు విధిస్తూ ఆయుధ సంపత్తితో ప్రపంచాన్ని శాసించాలనే యుద్ధోన్మాదంతో ముందుకు పోతుంటే తన గెలుపు కోసం సహకరించిన నరేంద్రమోడి ప్రస్తుతం భారత్ మీద అనేక వాణిజ్య సుంకాలు వేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అవమానపరుస్తుంటే ప్రధాని మోడి మౌనంగా ఉన్నారన్నారు. మోడి, ట్రంప్‌ల మధ్య అవినాభావ సంబంధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవ్వారి గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నరసింహాచారి ఉన్నారు.

# కొరివి కృష్ణస్వామి సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ మేయర్, పాత్రికేయులు కొరివి కృష్ణస్వామి సేవలు మరువలేనివని బిసి జెఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కొరివి కృష్ణస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, హైదరాబాద్ మాజీ మేయర్‌గా, రచయితగా, పాత్రికేయులుగా సమాజానికి సేవలు అందించారని కొనియాడారు. ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులుగా ఉన్నారని తెలిపారు. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి ఆ తరువాత హైదరాబాద్ రాజ్య ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ పెర్షద్‌కు అంతరంగిక కార్యదర్శిగా కూడా సేవలను అందించడం జరిగిందన్నారు. ఆ తరువాత ఆంగ్ల



దినపత్రికైన డెక్కన్ స్టార్ పత్రికకు సంపాదకులుగా వ్యవహరించారని, 1925వ సంవత్సరంలో సొంత ముద్రణాలయం ప్రారంభించి 1929లో పెక్టోరియల్ హైదరాబాద్ గ్రంథాన్ని వెలువరించి దాని ద్వారా రిఫరెన్స్ గ్రంథంగా, హైదరాబాద్ చరిత్ర, గోవా స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర పుస్తకాలు రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జెఏసి నాయకులు మదనాచారి, కూరాకుల శ్యామ్, నాగేంద్రబాబు, మధు, కిరణ్, ముత్యం, నాగేంద్రబాబు, నాగరాజు, ముక్క సందీప్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లతోనే మానవాళికి ప్రాణవాయువు

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రందాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పెళ్లిరోజు సందర్భంగా స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్టు సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదే విధంగా శుభాకార్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన




ప్రాణవాయువును అందించాలన్నారు. స్వర్ణభారతి ట్రస్టు సంయుక్త కార్యదర్శి సుధాకర్ పెళ్లిరోజు సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యాదా శ్రీనివాసరావు, జగన్, ప్రసాద్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, గుండుగుంట్ల సాయి, బెలిదె అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమతంగా ఉండాలని టూటౌన్ ఏఎస్ఐ మట్టయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు వద్దగల మహిళా క్యాంటీన్ వద్ద ప్రజలకు సైబర్ నేరాలతో ప్రజలు సులువుగా మోసపోతున్నారని సైబర్ నేరాల నియంత్రణ పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. సులువుగా డబ్బులు సంపాదించడం, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు ఇస్తాం అనే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బిక్కునాయక్, కానిస్టేబుల్ సైదులు, రామయ్య, రాంజీనాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్, నర్సయ్య, రామావతారం, మంగ్తానాయక్, జయరాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సీతాలమ్మ, మడేలయ్య, పోతురాజుల విగ్రహాల ఊరేగింపు



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక చెరువుగట్టు శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రజకుల కులదైవమైన శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నూతన దేవాలయం నందు ఆగస్టు 18వ సోమవారం ప్రతిష్టించనున్న సీతాలమ్మ, మడేలయ్య, పోతురాజుల విగ్రహాలను స్థానిక శివాలయం నందు ప్రత్యేక ట్రాక్టర్‌పైకి ఎక్కించి మునగాల గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రజక ఆడపడుచులు తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామి వారి విగ్రహాలకు నీళ్లు ఆరబోసి, పసుపు, కుంకుమ పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటి అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు, దేవాలయ కమిటి సభ్యులు, రజకులు పాల్గొన్నారు.

## పెన్షన్లను పెంచాలి :ఎంఆర్‌పిఎస్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వికలాంగుల పెన్షన్లను రూ. 6వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లను రూ. 4వేలకు పెంచాలని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆదివారం దేవరకొండలో నిర్వహించే మహాసభకు ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్న నేపథ్యంలో ఆ సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో చేయూత పెన్షన్ దారులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుళ్ళ ఎల్లయ్య మాదిగ, వంగూరి ప్రసాద్, ఏనూతుల బన్ని, పట్టణ అధ్యక్షుడు ఇద్దయ్య, కార్యదర్శి జాను, శ్రీను, బాలకృష్ణ, ఆదిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ సేవలకు అవార్డు

**ప్రజాపక్షం/హాలియా:** రెవెన్యూ విభాగంతో ఉత్తమ సేవలందించినందుకు గాను అనుముల ఆర్ఐ నవీన్ కుమార్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు ఉత్తమ అవార్డు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడలో నిర్వహించిన కార్యక్రమంలో అనుముల మండలానికి చెందిన ఆర్ఐ నవీన్ కుమార్ కు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమితి నారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనుముల మండలంలో రెవెన్యూ విభాగంలో ఉత్తమ సేవలందించిన నవీన్ కుమార్ కు ఉత్తమ అవార్డు అందజేసినట్లు చెప్పారు.

## గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి జన్మదినం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్, మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, బాల్‌రెడ్డి, రాంమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, అంజిరెడ్డి, బిక్షం పాల్గొన్నారు.

## రాజా గౌడ్‌కు ఉత్తమ సైంటిస్ట్ ప్రశాంసాపత్రం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని తెలంగాణ కొండాలక్ష్మ ణ్ బాపూజి ఉద్యాన పరిశోధన కేంద్రంలో సినియర్ సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజా గౌడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యాన వన సైంటిస్ట్ ప్రశాంసాపత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు మేలు చేసే విధంగా వివిధ రకాల పండ్ల మొక్కలను అందుబాటులో ఉంచి, రైతుల అభివృద్ధి కొరకు చేసిన కృషిలో భాగంగా తాను ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. రాజా గౌడ్‌ను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు అభినందించారు.



## కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుంది

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పట్టణ పరిధిలోని గంధ వారి గూడెం ఎక్స్ రోడ్డు ప్రాంతానికి చెందిన పోలా మురళి శనివారం మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే వీరి కుటుంబ సభ్యులైన కుమారుడు, కోడలు,గోపి, భవ్య,కుమార్తెలు, అల్లుళ్లు, ఉమామహేశ్వరి, వీరమల్ల శ్రీనివాస్, రాజేశ్వరి,అర్థం శ్రీను,బంధుమిత్రులు సింగరికొండ నారాయణ, గోవర్ధన్, శ్రీనివాస్, దాచేపల్లి భాను ప్రకాష్, కలకుంట్ల లక్ష్మయ్య, యుగంధర్, భాగ్యలక్ష్మి, నాగరాజు, గజవెల్లి ప్రసన్న సత్తయ్య, అధ్యక్షులు, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ లను సంప్రదించి మరణానంతర నేత్రదాన విశిష్టతను వివరించగా, తీవ్ర మనోవేదన లో ఉండి, వర్ణనాతీతమైన బాధాకర సమయంలో కూడా వీరు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్లు కోట సరిత, చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ బచ్చలకూర జానిల ఆధ్వర్యంలో నేత్రదాన సేకరణ చేశారు. ఇప్పటివరకు తమ సంస్థ ద్వారా 5 పార్థివ దేహ దానాలను 163 నేత్రదానాలను చేయించుట ద్వారా 326 కంటి పొరలను సేకరించి 326 మందికి పైగా కార్నియల్ అందులకు కంటిచూపు అందించగలగటంలో మా వంతు సేవ చేయగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబ్యాంక్ టెక్నీషియన్ బచ్చలకూర జానీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, వివిధ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడు అభివృద్ధే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడును అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం అని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పదవిలో ఉన్నప్పుడు అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ వాస్తవానికి ఆయన పాలనలో మునుగోడు వెనుకబడి పోయిందని నిధుల వాడకంలో పారదర్శకత లేకపోవడం, అనేక ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోవడం మునుగోడు ప్రజలు చూశారని గుర్తు చేశారు.రాజ్ గోపాల్ రెడ్డిని గెలిపించడం అనేది మునుగోడు ప్రజలే ఇచ్చిన స్పష్టమైన తీర్పు. పార్టీలు మారినా ఆయన నిజమైన శ్రద్ధ మునుగోడు అభివృద్ధి పైనే ఉందన్నారు.రాజ్ గోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం రాజకీయాల్లో లేరు. ఆయన వ్యక్తిగత స్థితి వల్ల కాంట్రాక్టుల కోసం అల్లాడాల్సిన అవసరం లేదన్నారు. ప్రభాకర్ రెడ్డి మాత్రం పదవిలో ఉన్నప్పుడల్లా కాంట్రాక్టులే ప్రథమ పాదాన్యం ఇచ్చారన్నారు. అభివృద్ధి కోసమే మంత్రి పదవి కావాలంటున్నారు తప్ప అంగు ఆర్భాటాల కోసం కాదని అన్నారు. బీసీలను ఎదగకుండా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేశారని మండిపడ్డారు.

## ఉత్తమ ప్రతిభకు స్వాన్ ప్రోత్సాహం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పదవ తరగతి 2025 పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వాన్ సంస్థ ఆర్థికంగా ప్రోత్సహించింది. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంకు సంపాదించిన వారికి పదివేల రూపాయలను అదేవిధంగా ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి రూ.5000 రూపాయలను ప్రైజ్ మనీగా స్వాన్ సంస్థ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తునడానికి ఈ ఫలితాలే నిదర్శనమని స్వాన్ సభ్యులు పేర్కొన్నారు.స్వాన్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప,చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సుధాకర్ రెడ్డి,ముజీబ్, నాగమణిల సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ప్రైజ్ మనీ గా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిళ్ళ సత్తిరెడ్డి, స్వాన్ టీం సభ్యులు మామిడి సుధాకర్ రెడ్డి ,గూడూర్ అంజి రెడ్డి, కన్నబోయిన నరసింహ ,మెరుగు శ్రవణ్ కుమార్ ,నూకల జానయ్య , దామెర ఉదయ్ కుమార్ ,నాగరాజు, ప్రశాంతి,స్వాన్ టీం సభ్యులు హాజరైనారు.

## ఉత్తమ జూనియర్ సహాయకులు డవలయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల తహాశీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న పోలే డవలయ్య సేవలను గుర్తిస్తూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ప్రతిభకు గాను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని డవలయ్య అందుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐలు వెంకట్, నరసింహా, జూనియర్ సహాయకులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం హేయమైన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రజాకార్లను, దొరలను ఎదురించిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే పట్టుకోని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతి

**ప్రజాపక్షం/హాలియా:** గత ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను ఎంఈఓ కృష్ణ మూర్తి అందజేశారు. శుక్రవారం హాలియా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఈ పాఠశాలలో పనిచేసిన దివంగత ప్రధానోపాధ్యాయులు రామానుజ చార్యులు పేరుమీద ఆయన మంగతాయారు ఒక్కొక్కరికి రూపాయలు ఐదువేలు నగదును నలుగురికి కలిపి 20 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇన్స్పిరేషన్ కలిగిస్తాయని తెలిపారు. ఇదే విధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఒక సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేస్తున్నామని దానిని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు గంజి శ్రీనివాస్ , అహ్మద్, వెంకటయ్య , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని యాదవ సంఘం భవనంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గుడిపాటి కోటయ్య, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని, శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అనంతరం ఉట్టికొట్టి ఆహ్లాదంగా గడిపారు. కార్యక్రమంలో గంగుల భిక్షం, పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్యయాదవ్, చిమట మదార్, పొదిల వెంకన్న, కట్టెబోయిన నాగార్జున, లక్ష్మ ణ్, శివకృష్ణ, లక్ష్మ ణ్, జడ రాములు, నవీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య, భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులను అందచేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మృతిచెందిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియమకాలు చేపట్టాలని, కనీస వేతనాలు అందించాలని, హెల్త్‌కార్డులు అందించాలని కోరారు. రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య, మంచాల రేణుక పాల్గొన్నారు.

## కోరిమి కృష్ణస్వామి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/చండూరు:** హైదరాబాద్ తొలి మేయర్ కోరిమి కృష్ణస్వామి జయంతి వేడుకలను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద గల కోరిమి కృష్ణస్వామి విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేషవులు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



